# ఆచార్యులకు పరిశోధన పురస్కారాలు

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి




స్టడీ మెటీరియల్, వర్క్ బుక్‌లను విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, పురుషోత్తం, వెంకటేశ్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పరిశోధనను ప్రోత్సహించేందుకు ఏటా పరిశోధనలో అగ్రగాములుగా నిలిచిన ఆచార్యులను ఎంపిక చేసి రీసెర్చ్ పురస్కారాలు అందజేస్తామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి ప్రకటించారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి ఈ నెల 17వ తేదీ నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. "పరిశోధన కోసం ఆచార్యులకు కొంత నిధులు కేటాయించడంపై చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్రంలో న్యాక్ గుర్తింపు కోసం ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు రూ.లక్ష చొప్పున మంజూరు చేస్తున్నాం. ఇకపై నేషనల్ బోర్డు ఆఫ్ అక్రెడిటేషన్(ఎన్‌బీఏ)కు దరఖాస్తు చేసేందుకు ఆర్థికంగా సహకారం అందిస్తాం. ఆన్‌లైన్‌లో ఇంజినీరింగ్ బీ కేటగిరీ సీట్లను భర్తీ చేయాలనుకున్నాం. వచ్చే ఏడాదికి ఆ కోటా సీట్ల భర్తీలో మార్పులు చేసేందుకు కృషి చేస్తాం" అని వివరించారు. ఈ సందర్భంగా డిగ్రీ గ్రామీణ విద్యార్థులు ఆంగ్లం సులభంగా నేర్చుకునేందుకు ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్, వర్క్, అధ్యాపకుల హ్యాండ్‌బుక్‌లను విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్‌లతో కలిసి ఆయన ఆవిష్కరించారు.